క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత



బీమా సొమ్మును అందజేస్తున్న సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి

కోవెలకుంట్ల: మండలంలోని వెలగటూరు గ్రామానికి చెందిన తలారి భూలక్ష్మికి వైఎస్సార్ బీమా సొమ్మును ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన నాగరాజు కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృత్యువాతపడ్డాడు. మృతుడు బీమా పాలసీ దారుడు కావడంతో ప్రభుత్వం రూ. లక్ష మంజూరు చేయగా ఆ మొత్తాన్ని గ్రామ సర్పంచ్ ఎల్వీ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నామినీగా ఉన్న మృతుని భార్యకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మయ్య, వలంటీర్లు ప్రసన్న, సునీల్ పాల్గొన్నారు.

లింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ ఎండీ



ఆలయంలో పూజలు చేస్తున్న చిన్న రాముడు దంపతులు

బేతంచెర్ల: మండలపరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో వెలసిన బ్రహ్మసూత్ర నాగలింగేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండీ చిన్న రాముడు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త చిన్ని శేషఫణి, అర్చకులు నాగశేషఫణి శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం చిన్న రాముడు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించారు.

విజయ డెయిరీ పాల బోనస్ పంపిణీ



పాడి రైతులకు నగదు అందజేస్తున్న మేనేజర్ మధుసూదన్‌బాబు

బనగానపల్లెరూరల్: బనగానపల్లె విజయ డెయిరీ యూనిట్ పరిధిలో పలుకూరు, మిట్టపల్లె గ్రామాల్లోని 76 మంది పాడి రైతులకు ఆదివారం పాల బోనస్ రూ.1,43,872 యూనిట్ మేనేజర్ మధుసూదన్‌బాబు పంపిణీ చేశారు. పలుకూరు సుబ్బయ్య సెంటర్‌లోని 25 మంది రైతులకు రూ.51,000, సుజాత సెంటర్‌లోని 12 మంది రైతులకు రూ.52,100, మిట్టపల్లె గ్రామంలోని బీకే మహేశ్వరరెడ్డి సెంటర్‌లోని 30 మంది రైతులకు రూ.40,772 అందజేశారు. లీటర్‌కు రూ.2ల ప్రకారం బోనస్ అందజేశామని మేనేజర్ తెలిపారు.

రంగాపురంలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం జెడ్పీ హైస్కూలు ఆవరణలో ఆదివారం డోన్‌సౌత్ వెస్ట్ మైనింగ్ లిమిటెడ్ సహకారంతో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జశ్వంత్‌రెడ్డి, సునీల్ కుమార్, సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యులు అనిల్ కుమార్ బృందం కంటి పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సేవలను సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, డోన్ సౌత్ వెస్ట్ మైనింగ్ ప్రతినిధి శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సత్తార్, వీరారెడ్డి, మాణిక్యం, మోహన్ రెడ్డి, అక్తాబ్, రాజేష్, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు

బనగానపల్లెరూరల్ : స్థానిక భానుముక్కల గ్రామంలో ఫిబ్రవరి 21, 22 తేదీల్లో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ దేవర విజయవంతానికి సహకరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆదివారం ఆ గ్రామ రైతు సంఘం నాయకులు, పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే స్వగృహంలో వారు స్వయంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అదేవిధంగా దేవర పూర్తయ్యాక చేపట్టే 16 రోజుల పూజలు ఈ నెల 8న నిర్వహిస్తున్నందున ప్రత్యేక అతిథిగా రావాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీలిశ్రీనివాసులు, గంగధర్ రెడ్డి, కిశోర్, బ్యాంకు రామసుబ్బయ్య, ఎస్ నాగరాజు, మనోహర్, జయ సింహారెడ్డి, కృష్ణ, యల్లయ్య, నీలి రామకృష్ణ, నడిపి సుబ్బరాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కొప్పెర్లలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం,



రూ. 17.50 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్



రూ. 10 లక్షలతో సుందరంగా నిర్మించిన సీసీ రోడ్డు

ప్రగతి మెరిసే.. పల్లె మురిసే..!

కోవెలకుంట్ల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో పల్లెల్లో పట్టణ శోభ నెలకొంది. ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని హంగులతో నూతన భవనాలు నిర్మిస్తుండటంతో గ్రామాల్లో ప్రగతి మెరుస్తోంది. కోవెలకుంట్ల మండలం చిన్న కొప్పెర్ల గ్రామంలో రూ. 1.52 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో రూపురేఖలు మారిపోయాయి. రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ. 21.80 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ. 17.50 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు నూతన భవనాలు నిర్మించారు. నాడు- నేడు మనబడి కార్యక్రమంలో భాగంగా రూ. 16 లక్షలతో పాఠశాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. జలజీవన్ మిషన్ ద్వారా రూ. 31 లక్షలతో పైప్‌లైన్, కుళాయిలు, చేతిపంపులు ఏర్పాటు చేశారు. రూ. 10 లక్షలతో గ్రామంలోని సీసీరోడ్లు, డ్రైనేజీ, రూ. 10 లక్షలతో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్లు, గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ. 6 లక్షలతో సీసీరోడ్లను సుందరంగా నిర్మించారు.



రూ. 21.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్‌బీకే

బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

డోన్ టౌన్: నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు తెలిపారు. స్థానిక ముక్తేశ్వర ఆలయంలో ఆదివారం వివిధ బీసీ కుల సంఘాల నాయకుల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా సోమన్నగౌడ్, గౌరవ సలహాదారునిగా మస్తానయ్య, అధ్యక్షుడిగా జయకర్, కన్వీనర్‌గా ఈడిగ నాగరాజు, ఆర్గనైజింగ్ అధ్యక్షులుగా మల్లికార్జునయ్య, సుజాతమ్మ, ఉపాధ్యక్షులుగా విజయుడు, చిన్న నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ధనుంజయగౌడ్, కార్యదర్శిగా సూర్య పద్మావతి, సహాయ కార్యదర్శులుగా ప్రవీణ్, హనుమంతు, కోశాధికారిగా చాముండేశ్వరితో పాటు మరో నలుగురు కమిటీ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



విజయదుర్గను సన్మానిస్తున్న ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ

కోవెలకుంట్ల: బ్రిటీష్‌వారిని గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రపై గేయం రచించి రేనాటి ఖ్యాతిని దేశస్థాయిలో చాటిన అవార్డు గ్రహీత విజయదుర్గకు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆమెకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 26 భాషల్లో తెలుగు భాషలో రచించిన గేయం దేశస్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకోవడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. రేనాటి ఖ్యాతిని దేశస్థాయిలో చాటి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ప్రసంశలందుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జీవీ సుబ్బారెడ్డి, చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, సెక్రటరీ రామసుబ్బారెడ్డి, కోశాధికారి మల్లికార్జునరావు, సభ్యులు పీసీ ఈశ్వరరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, కేశాల్‌రెడ్డి నాగయ్య, వెంకటరామిరెడ్డి, కాల్వ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రిటైర్డ్ లైబ్రేరియన్ సేవలు అభినందనీయం



పింఛన్ నగదు అందజేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: అనాథలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రతినెలా క్రమం తప్పకుండా ఫించన్లు అందజేస్తున్న పట్టణానికి చెందిన రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి సేవలు అభినందనీయమని అవార్డు గ్రహీత విజయదుర్గ అన్నారు. లబ్ధిదారులకు ప్రతి నెలా అందజేసే పింఛన్ల ప్రక్రియను ఆదివారం స్థానిక పరంధామ నిలయంలో చేపట్టారు. విప్లవ సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రపై గేయం రచించి దేశస్థాయిలో మొదటి స్థానంలో బహుమతి కైవసం చేసుకున్న విజయదుర్గ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ కాలనీలకు చెందిన 150 మందికి ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకుని తమ సంపాదనలో కొంత మొత్తాన్ని దానధర్మాలకు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం నారాయణస్వామి, మాజీ సైనిక ఉద్యోగి సహదేవరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



ప్యాపిలిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి: త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో వారు ఎమ్మెల్సీ ఓటర్లను వ్యక్తిగతంగా కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజా మురళి, గండికోట రామాంజనేయులు, పోతుదొడ్డి కృష్ణమూర్తి, అంకిరెడ్డి, రామానాయుడు, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నిజాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

ప్యాపిలి: వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం కలచట్ల, ఎస్ రంగాపురం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, రామమూర్తి తదితరులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బాలరంగయ్య, వైఎస్సార్ సీపీ నాయులు శేఖర్, చిన్నరాముడు, నాగరాజు, బాలాంజి, భూపాల్, భీమన్న, రామాంజి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి



పట్టణంలో 14వ సచివాలయం పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ



ప్రచారంలో పాల్గొన్న మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖరెడ్డి

డోన్: వైఎస్సార్‌సీపీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, ఎద్దుపెంట సర్పంచ్ బంగారు జయచంద్ర ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలో 14వ సచివాలయం పరిధిలో పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీపీ మాట్లాడుతూ రవీంద్రారెడ్డికి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే సత్తా ఉందన్నారు. నూతన పారిశ్రామిక విధానం మూలంగా రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానుందున విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మిట్టా ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలపించాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని దేవరబండ, రేగుకుంట, ఓబులాపురం, సీసంగుంతల మల్యాల, గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, దేవరబండ గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, తుపాకుల లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



బేతంచెర్ల పట్టణంలో ప్రచారం చేస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అజామ్, మల్లిరెడ్డి, శేఖర్, తిరుమలేశ్వర్ రెడ్డి, దస్తగిరి కోరారు. ఆదివారం పట్టణంలోని శ్రీనగర్, సబ్ రిజిస్ట్రార్ కాలనీల్లో వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ వారు ప్రచారం చేశారు. మెరుగైన పాలన, ప్రజా సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు వలి బాషా, మధు సూధన్‌రెడ్డి, మల్లి, శేఖర్‌రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నారని, వారికి అన్నిరంగాల్లో అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. క్యాబినెట్, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు పెద్దఎత్తున అవకాశాలు కల్పిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ సముచితస్థానం కల్పించారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌తో కలిసి ఆదివారం ఎమ్మెల్యే తన స్వగృహంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఉమ్మడి జిల్లాల పరిశీలకుడు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే కాటసాని కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు రవీంద్రనాథ్‌రెడ్డి, కర్నూలు కార్పొరేషన్ కౌన్సిలర్ శ్వేతారెడ్డి హాజరైన సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టీడీపీకి వెన్నుపోటు రాజకీయం వెన్నతో పెట్టిన విద్య అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని పేర్కొన్న చంద్రబాబు దొంగచాటుగా ఇండిపెండెంట్ల రూపంలో నామినేషన్ల వేయించారని విమర్శించారు. ఈ నెల 13న నియోజకవర్గంలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాలకు చెందిన వారు డోన్‌లో... కొలిమిగుండ్ల, సంజామల మండలాలకు చెందిన వారు నంద్యాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓటు వేసే విధానాన్ని వివరించిన ఎమ్మెల్యే కాటసాని మధుసూదన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి...ఈ విజయాన్ని జగనన్నకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

బీసీల పక్షపాతి జగనన్న

ఉమ్మడి జిల్లాల పరిశీలకు లు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ బీసీల పక్షపాతి అన్నారు. ఎమ్మెల్సీ 18 స్థానాలకుగాను 14 స్థానాలు బీసీలకే కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. గత మూడు రోజులుగా రూ. 13లక్షల కోట్ల పెట్టుబడులతో దిగ్గజాలాంటి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే ప్రతిపక్ష టీడీపీ ఓర్వలేక పోతుందని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకంతో సీఎం వైఎస్ జగన్ తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారం మరువలేనిదన్నారు. మాజీ జెడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్ జాహెద్ హుస్సేన్, అబ్దుల్‌ఫైజ్ తదితరులు ప్రసంగించారు. డాక్టర్ మధుసూదన్‌ను ఐకమత్యంగా గెలిపిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, ఈశ్వర్‌నాయక్, బండిబ్రహ్మానందరెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, పుల్లిప్రకాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామసుబ్రహ్మణ్యం చెప్పారు. కోవెలకుంట్ల, గుళ్లదూర్తి, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా వేళలను తెలియజేశారు. జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, గుళ్లదూర్తి, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

అ'పూర్వ' సమ్మేళనం

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1976–78 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై చేరారు. ఆ బ్యాచ్‌కు చెందిన 48 మంది పూర్వ విద్యార్థులు హైదరాబాద్, బెంగళూరు, కర్నూలు, నంద్యాల, తదితర పట్టణాల్లో వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. పట్టణ శివారులోని ముక్కెర ఫంక్షన్ హాలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా అప్పటి విద్యార్థులు ఒక చోట చేరి అప్పటి జ్ఞాపకాలు, మధురానుభూతులను పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందె శ్రీనివాసరెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, జీవీ సుబ్బారెడ్డి, డీవీ శ్రీనివాసరెడ్డి, ప్రసాదరెడ్డి, వాసదేవరెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

బేతంచెర్ల: పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శనివారం రాత్రి సూపర్ వాస్మోలిన్ తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ వివరాల మేరకు హనుమాన్ నగర్ కాలనీకి చెందిన రాము(30) ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. రాము కొంత కాలంగా టీబీతో పాటు, కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

పెన్షనర్స్ ఐకమత్యంగా ఉండాలి

బనగానపల్లెరూరల్: పెన్షనర్స్ ఐకమత్యంగా ఉండి తమహక్కుల సాధన కోసం పోరాటడాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం బనగానపల్లె డివిజన్ పెన్షనర్ల సంఘం సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె డివిజన్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఐఎస్ పక్కీరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూడల శంకర్‌రెడ్డి, ట్రెజరీగా బాలస్వామి, గౌరవ అధ్యక్షుడిగా జీఎం నాయక్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్ రామసుబ్బయ్యను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం 75 ఏళ్లు నిండిన సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. పెన్షనర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పీఆర్సీ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని, ఇన్‌కాం ట్యాక్స్ పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రసాదరెడ్డి కోరారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



ప్రచారంలో పాల్గొన్న అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు




ప్రచారకర పత్రాలను పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

అవుకు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డిని కలిసి కట్టుగా అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. అవుకు మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిలతో కలిసి మండల కేంద్రం అవుకులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అయిన వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డిల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకోని ప్రభుత్వ ఉద్యోగాలను విడుదల చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు బారుశివన్న, చౌడయ్య, శ్రీరాములు, బాలుడు, వేణు, గంగాధర్, చెర్లోపల్లె సుబ్రహ్మణ్యం, రసూల్, జాయ్, షంషీర్, ఇసూప్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్: పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీఅభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని పలుకూరు గ్రామంలో పట్టభద్ర ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ బలపరచిన వెన్నపూసరవీంద్రారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ బలపరచిన పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సచివాలయ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వడ్డె వెంకటేష్, సురేష్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇప్పించండి



సీఐ సుబ్బరాయునికి సమస్యను వివరిస్తున్న కార్మికులు

బనగానపల్లెరూరల్: తమకు రావాల్సిన వేతనాలు ఇప్పించాలని కోరుతూ అవుకు మండలం మెట్టుపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న సొరంగ మార్గం (టన్నెల్–3) నిర్మాణంలో పనిచేసే బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు ఆదివారం బనగానపల్లె పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీలో జేసీబీ ఆపరేటర్లు, వెల్డర్స్, ఫిట్టర్స్ తదితర కార్మికులుగా పని చేస్తున్నామని, తమకు వేతనాలు సక్రమంగా చెల్లించడంలేదని సీఐ సుబ్బరాయుడికి విన్నవించారు. తాము డిమాండ్ చేయడంతో మూడు నెలలకుగాను రెండు నెలలు వేతనం చెల్లించిన ప్రతినిధులు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలంటున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన సీఐ ఆ సంస్థ యాజమాన్యంతో మాట్లాడగా ఈ నెల చివరలోపు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు వెళ్లిపోయారు.

దొంగతనాల నివారణ చర్యలపై ప్రచారం

కొలిమిగుండ్ల: దొంగతనాలు జరగకుండా నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్ఐ రమేష్‌రెడ్డి వినూత్న చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఆదివారం ప్రత్యేకంగా ఆటోలో మైక్ ఏర్పాటు చేయించి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పల్లెల్లో విస్తృతంగా ప్రచారం చేయించారు. శుభకార్యాలతో పాటు ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లోని విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉంచుకోవద్దని ప్రచారం చేయిస్తున్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే ఇంటి పక్కల వాళ్లకు, పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలనే విషయాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఇటీవల కాలంలో దొంగలు కొత్త మార్గాలు ఎంచుకొని చోరీలకు పాల్పడుతున్న విషయాలను వివరిస్తూ ప్రజలు అప్రమత్తం చేస్తున్నారు. తమవంతుగా ప్రజలను చైతన్య పరుస్తామని, ఎవరికివారు జాగ్రత్తలు తీసుకోవాలని ఈసందర్భంగా ఎస్ఐ చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బేతంచెర్ల: పట్టణంలోని నంద్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కుంచెపు తిమ్మయ్య పని నిమిత్తం బేతంచెర్లకు వచ్చి నంద్యాల క్రాస్ రోడ్డు పక్కన్న నిలిచి ఉన్నారు. ఆటో డ్రైవర్ ప్రమాదవశాతూ ఆ వ్యక్తిని ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి. ఆటో శరీరంపై ఎక్కడంతో తల, చేతులకు గాయాలు కావడంతో పోలీసులు బాధితుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసు పత్రికి తరలించారు.